ముదిరాజ్‌ల సంక్షేమానికి పెద్దపీట

- రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్

సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, మైలారం నాగపూర్ణ, వైస్‌చైర్మన్ విజయ్‌బాబు తదితరులు

మణికొండ, జూలై 21: అన్నిరంగాల్లో ముదిరాజ్‌ల సంక్షేమానికి చర్యలు తీసుకుంటానని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ పేర్కొన్నారు. నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆదివారం నార్సింగి మున్సిపాలిటీ మంచిరేవుల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నార్సింగి మున్సిపాలిటీ చైర్పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్, వైస్‌చైర్మన్ విజయ్‌బాబులను సత్కరించారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వినోద్‌కుమార్, తమ్మలి నర్సింహ్మ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం తనవంతు సాయశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు. అందరిని కలుపుకుంటూ వారి అభివృద్ధికి పాటుపడతానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులందరికి అందించేలా చర్యలు తీసుకుంటానని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ అధ్యక్షుడు అశోక్‌యాదవ్, లంకల పాపిరెడ్డి, గండయ్య, యాదగిరి, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

శంషాబాద్‌లో ఘనంగా బోనాలు

అమ్మవార్లను దర్శించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే, తదితరులు

అమ్మవారికి బోనం సమర్పించడానికి వెళ్తున్న కోఆప్షన్ సభ్యురాలు కవిత దంపతులు

శంషాబాద్ రూరల్, జూలై 21: శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి అన్ని ప్రాంతాల్లో ఆషాఢ బోనాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, గణేశ్‌గుప్త, కౌన్సిలర్లు మేకల వెంకటేశ్, కొన్నమొల్ల భారతమ్మ అజయ్, అయిల్ కుమార్, తోకల విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్, నీరటి రాజుముదిరాజ్, కొన్నమొల్ల శ్రీనివాస్, మురళీయాదవ్, మంచర్ల శ్రీనివాస్, రాజేందర్, సురేశ్‌గౌడ్, బండి శ్రీకాంత్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, సంతోష్‌గౌడ్, తోట రాములు, నాగేశ్‌యాదవ్‌లతో పాటు పలువురు నాయకులు

హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ



అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. శంషాబాద్ డీసీపీ రాజేశ్, ఏసీపీ శ్రీనివాస్‌రావు, సీఐ బాలరాజు ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అమ్మవార్లను దర్శించుకొని పూజలు చేశారు. మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, త్రినేత్ర ఫౌండేషన్ చైర్మన్ మడపతి పరమేశ్వరితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా గటాల ఊరేగింపు

మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్‌లో గటాల ఊరేగింపు ఘనంగా జరిగింది. బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి పూజలు నిర్వహించి ఉత్సవాలను నిర్వహించారు. మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించి గటాల ఊరేగింపులో పాల్గొన్నారు. పూజల్లో ఆలయాల కమిటీ సభ్యులు ఎస్.వెంకటేశ్, సోమ శ్రీనివాస్, రమేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో ఉపాధికి అధిక నిధులివ్వాలి

హిమాయత్‌నగర్, జూలై 21: కేంద్ర ప్రభుత్వం ఈనెల 23న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి అధిక నిధులు కేటాయించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు టి.వెంకట్రాములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 ఏండ్లలో మోదీ ప్రభుత్వం గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికుల సంక్షేమం, ఉపాధి కోసం ఏ ఒక్క పథకాన్ని కొత్తగా ప్రవేశపెట్టలేదన్నారు. కార్మికులకు ఉన్న పథకాలను నిర్వీర్యం చేస్తూ ఉపాధి నిధులను సైతం తగ్గిస్తూ కూలీల శ్రమను దోచుకుంటుందని ఆరోపించారు. దేశంలోని కోట్లాది మంది కూలీలకు ఉపాధి లభించక అనే ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వీడనాడి జాబ్ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ 200 రోజుల పనులు కల్పించాలని, కేంద్ర బడ్జెట్‌లో రూ.2లక్షల 70వేల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

విద్యకు అధిక నిధులు కేటాయించాలి

హిమాయత్‌నగర్, జూలై 21: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2024-25 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో విద్యకు అధిక నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దేశం, రాష్ట్రంలో ప్రభుత్వ విద్య పరిరక్షణ, బలోపేతం చేసే విధంగా నిధుల కేటాయింపులు జరగాలన్నారు. కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించి, పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే మంజూరు చేయాలని వారు పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు.

రైతాంగ సమస్యలపై చర్చించాలి

ఎంపీ మల్లు రవికి వినతిపత్రం అందజేస్తున్న కిసాన్ మోర్చా నాయకులు

హిమాయత్‌నగర్, జూలై 21: తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్లమెంట్‌లో చర్చించేందుకు చొరవ తీసుకోవాలని కోరుతూ నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవికి ఆదివారం సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు పశ్యపద్మ, శంకర్, ప్రసాద్, శోభన్ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ నెల 23 నుంచి జరిగే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఎంపీ మల్లు రవి సానుకూలంగా స్పందించి రైతాంగ సమస్యలపై పార్లమెంట్‌లో తన వాణి వినిపించి సమస్యలు పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని చెప్పారని వారు తెలిపారు.

ఎల్ ఈఎఫ్ చర్చి 89వ వార్షికోత్సవం

భక్తి గీతాలను ఆలపిస్తున్న చిన్నారులు

ఖైరతాబాద్, జూలై 21: ఖైరతాబాద్ ఆనంద్‌నగర్‌కాలనీలోని లేమెన్స్ ఇవాంజెలికల్ ఫెలోషిప్ చర్చి 89వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. సాయంత్రం చర్చిలో చిన్నారుల నుంచి పెద్దల వరకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక భక్తి గీతాలు ఆలపించారు. విభిన్న రకాలైన దుస్తులను దరించి తెలుగు, హిందీ, ఇంగ్లిష్, తమిళ భాషల్లో పాటలను పాడారు. ఏసుప్రభు వృత్తాన్ని వివరిస్తూ చిన్నారులు ప్రదర్శించిన స్కిట్ ఆకట్టుకున్నది. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బ్రదర్ డానియేల్ ఆన్‌లైన్ ప్రసంగాన్ని వినిపించారు. బ్రదర్ ప్రియనాథ్ క్రీస్తు వర్తమానం వివరించారు.

శ్రామిక మహిళల సమస్యలు పరిష్కరించాలి

హిమాయత్‌నగర్, జూలై 21: శ్రామిక మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కన్వీనర్ పి.ప్రేంపావని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతపై మాటలకే పరిమితం తప్ప ఆచరణలో ఏమి చేయడంలేదన్నారు. మహిళలకు సంపూర్ణమైన సమాన హక్కులను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు ఐక్యతతో ముందుకు సాగి ప్రభుత్వ పరంగా వచ్చే హక్కులను సాధించుకోవాలని ఆమె పిలుపు నిచ్చారు.

మత్తు.. చిత్తు..

యూసుఫ్‌గూడ సర్కిల్ కార్యాలయం ఎదుట మద్యం మత్తులో పడిపోయిన వ్యక్తి

జూబ్లీహిల్స్, జూలై 21: యూసుఫ్‌గూడ జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయం ఎదుట ఆదివారం ఓ వ్యక్తి కల్లు మత్తులో అక్కడే పడిపోయాడు. కార్యాలయం వెనుక కల్లు దుకాణం ఉండడంతో పరిసర ప్రాంతాల్లో నిత్యం గొడవలు పడటం, అక్కడే పడిపోవడం పరిపాటిగా మారింది.

కరాటేలో సత్తా చాటిన విద్యార్థులు

బహుమతులు గెల్చుకున్న పాఠశాల విద్యార్థులు

జూబ్లీహిల్స్, జూలై 21: యూసుఫ్‌గూడ శ్రీకృష్ణానగర్‌లోని శ్రీసాయిసరస్వతి విద్యానికేతన్ విద్యార్థులు ఫస్ట్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్ చాంపియన్‌షిప్-2024 పోటీల్లో పాల్గొని సత్తా చాటారు. ఆదివారం యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో బాలుర విభాగంలో 7, 8 తరగతి విద్యార్థులు ఎం.డాని పునీత్‌రాజ్, పి.లోహిత్ శౌర్య బంగారు పతకాలు సాధించారు. ఆయా విభాగాల్లో 8వ తరగతి విద్యార్థిని ఆర్.నిషితసాయి బంగారు పతకం, 7వ తరగతి విద్యార్థిని పి.యుతిక రజత పతకం, ఎస్.యశస్వి కాంస్య పతకం, ఎ.చక్రిష్కుమార్ రజత పతకాలను గెల్చుకున్నారు. బ్లాక్ బెల్ట్ ఈవెంట్ వ్యక్తిగత విభాగంలో ఎం. సాహితీ బంగారు పతకాన్ని సాధించి సత్తా చాటారు. విజేతలను పాఠశాల చైర్‌పర్సన్ భవాని శంకర్ అభినందించారు.

విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలోనే ఉండాలి

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 21: విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలోనే ఉండాలని మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. విద్యతోనే మార్పు సాధ్యమన్నారు. విద్యారంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు. జన విజ్ఞాన వేదిక, ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఫర్ వుమెన్ సంయుక్త ఆధ్వర్యంలో 'విద్య, వైద్య రంగాలు - సవాళ్లు'అనే అంశంపై ఒకరోజు సదస్సును ఆదివారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆకునూరి మురళి హాజరై మాట్లాడుతూ మనదేశంలో ప్రైమరీ పాఠశాలలపై ఇప్పటికీ ప్రభుత్వాలు, ప్రజలకు ఒక స్పష్టత లేదన్నారు. విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచి శాస్త్రీయ ఆలోచనను పెంపొందించేలా పాఠ్యాంశాలు ఉండాలని అభిప్రాయపడ్డారు. దీనికోసం ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.యూనివర్సిటీ స్థాయిలో పనిచేస్తున్న ప్రొఫెసర్లు సైతం అశాస్త్రీయ పద్ధతులను పాటించడమేంటని ప్రశ్నించారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ సమాజంలో పేదలకు సరైన న్యాయం అందడం లేదన్నారు. చట్టం ఒకటే అయినా అది అందరికీ సమానంగా అందడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు డాక్టర్ కోయ వెంకటేశ్వర్‌రావు, శ్రీనాథ్, వెంకటరమణారెడ్డి, జితేందర్, చెలిమెల రాజేశ్వరరావు, ప్రొఫెసర్ బీఎన్‌రెడ్డి, డాక్టర్ రమాదేవి, లింగస్వామి, రవీంద్రబాబు, భీమేశ్వర్, ఏఎంఎస్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పి. రజిని, ప్రిన్సిపాల్ డాక్టర్ ఝాన్సీరాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ఖైరతాబాద్, జూలై 21: అతివేగంగా బైకు నడుపుతూ పుట్‌పాత్‌ను ఢీ కొట్టడంతో ఓ యువకుడు మృతి చెందగా, మారో యువకుడు తీవ్రం గా గాయపడ్డాడు. ఖైరతాబాద్ పోలీ సు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ గౌరీశంకర్ కాలనీకి చెందిన రాజాకుమార్ (18) అమీర్‌పేటలోని జువెల్లరీషాప్‌లో పని చేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం తన స్నేహితుడు వివేక్‌ను తీసుకొని ఖైరతాబాద్ ఫ్లై ఓవర్ మీదుగా ఐమాక్స్ రోటరీ చౌరస్తాకు బయలుదేరాడు. అతివేగంగా నడుపు తూ వాహనం అదుపుతప్పి పుట్‌పాత్‌ను ఢీ కొట్టింది. ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని అనుసరిస్తూ మరో బైకుపై వస్తున్న స్నేహితుడు నితీశ్ 108కు సమాచారం అందించగా, ప్రైవేట్ దవాఖానకు తరలించారు. కాగా వివేక్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత

అమీర్‌పేట్, జూలై 21 : ఆర్థిక కారణాలతో చదువుకునేందుకు ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు సనత్‌నగర్‌లోని సంకేత్ సంస్థ అందిస్తున్న ఆర్థిక చేయూత ఆదర్శమని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సనత్‌నగర్ ఈ-లైబ్రెరీలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో రూ. 2.30 లక్షలతో 12 మంది విద్యార్థుల చదువులకు అవసరమైన ఆర్థిక చేయూతను అందించే కార్యక్రమానికి ఎమ్మెల్యే తలసాని ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం పట్ల తమ బాధ్యతలను నిర్వర్తిస్తున్న సంకేత్ సంస్థ ప్రతినిధులు సనత్‌నగర్‌పై తమదైన ముద్ర వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంకేత్ సంస్థ అధ్యక్షులు మురళి ఫణి, బీఆర్ఎస్ నాయకులు కొలను బాల్‌రెడ్డి, బోగి బాల్‌రాజ్, సురేశ్‌గౌడ్, రమేశ్‌గౌడ్, దాడి ప్రవీణ్‌రెడ్డి, సంకేత్ సభ్యులు మమత, ధనశ్రీ తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్

వివక్షలేని సమాజ నిర్మాణానికి పాటుపడాలి

ఖైరతాబాద్, జూలై 21: పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సూచించిన వివక్షలేని సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ పాటుపడాలని ప్రొఫెసర్ తాటికొండ వెంకటరాజయ్య అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విశ్వకర్మ ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో గురుపౌర్ణమి సందర్భంగా పోతులూరి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీరబ్రహ్మేంద్ర తాత్విక చింతనతో మార్గదర్శనం చేశారని తెలిపారు. సత్య శోధన కాదు సత్యంగా జీవించాలని బోధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు ఎ.రవీంద్రచారి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి ప్రొఫెసర్ రఘువీర్, సీనియర్ నాయకులు విఠలాచార్య, రాజేంద్రప్రసాద్, శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి చిత్రపటానికి పూలమాల వేస్తున్న వెంకటరాజయ్య, రవీంద్రచారి, శ్రీనివాస్ తదితరులు

'ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'

సికింద్రాబాద్,జూలై 21: వరుసగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డివిజన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ అన్నారు. శనివారం రాత్రి కురిసిన వర్షాలకు శ్రీనివాస్‌నగర్ జలమండలి కార్యాలయం పక్కన భారీచెట్టు పడిపోయింది. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ ఆదివారం డీఆర్ఎఫ్ బృందానికి సమాచార మిచ్చారు. అక్కడికి చేరుకున్న బృందం కూలిపోయిన చెట్టును తొలగింపజేసి స్థానికులకు, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చేశారు.

గురుపౌర్ణమి.. సామూహిక వ్రతాలు

సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొన్న భక్తులు

హోమం నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు, చైర్మన్ చిన్న రమేశ్

మైలార్‌దేవ్‌పల్లి, జూలై 21: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాటేదాన్ టీఎన్‌జీవోస్‌కాలనీలోని వెంకన్నగుట్టపై వెలిసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం గురు పూర్ణమి పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణ వ్రత మహోత్సవాన్ని నిర్వహించారు. సత్యనారాయణ వ్రతం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్న అనంతరం వ్రత్సాల్లో పాల్గొని పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు తగు ఏర్పాట్లు చేశారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

వెంగళరావునగర్, జూలై 21: గురుపౌర్ణమి వేడుకలు వైభవంగా జరిగాయి. డివిజన్‌లో ఆలయాలన్ని భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయాయి. జీటీఎస్‌కాలనీ ఆలయంలో ఆలయ చైర్మన్ చిన్న రమేశ్ పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీలక్ష్మి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ పాల్గొన్నారు.

చెట్లు నరికారు.. వదిలేశారు

- ఆనంద్‌నగర్‌లో పేరుకుపోయిన చెత్త
- వ్యర్థాలను తరలించని అధికారులు.. ఆందోళనలో స్థానికులు

ఖైరతాబాద్, జూలై 21: ప్రతి వర్షాకాలంలో ట్రీకట్టింగ్ చేయడం సర్వసాధారణం. అయితే గత నెల క్రితం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ ఆనంద్‌నగర్‌కాలనీలో చెట్ల కొమ్మలను నరికివేశారు. అనంతరం వాటిని తరలించాల్సింది పోయి రోడ్లపైనే పడేశారు. రోజులు గడుస్తున్నా తీసే వారు లేక కొమ్మల మధ్య వ్యర్థాలు సైతం పేరుకుపోవడంతో దోమలు, ఈగలు వ్యాప్తి చెందుతున్నాయి. అక్కడే నీరు సైతం నిల్వ ఉండడంతో డెంగీ, చికున్ గున్యా వచ్చే ప్రమాదముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలే ముసురు కురుస్తున్నదని, సంబంధిత అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

PUBLIC NOTICE

General public It is hereby inform that my Client **Srl BUDUGU RAMU YADAV** S/o Late Budugu Sathaiah, Aged: 38 Years, Occ: Govt-Employee, R/o H.No: 1-44, Juka! (V) Shamshabad (M), R.R Dist, TS. **(Hereinafter referred to as "VENDEE")** Have entered into an **AGREEMENT OF SALE** to purchase the **Eastern Part of the Plot No: 09, Adm. 267.00 Square Yards or Equivalent to 223.246 Square Meters out of Adm.359.00 Square Yards, in Sy.No: 586, 578 & 583, Situated at Rallaguda, (Presently Located at Adarsh Nagar Colony), Shamshabad (V) & (M), R.R Dist, TS,** and Bounded by **North:** Plot No: 10, **South:** Plot No: 08, **East:** 30'-0" Feet Wide ROAD, **West:** Western Part of Plot No: 09, from its lawful owner Smt **SAMA SANTHOSHA** W/o S.Venkat Reddy, Aged: 55 Yrs, Occ: Housewife, R/o Rallaguda, Shamshabad (V) & (M), R.R Dist TS. 501218. **(Hereinafter referred to as "VENDOR"),** Purchased through registered Sale Deed, Doct No: 4608/2006, Dt: 29-03-2006, Regd at SRO Shamshabad., and paid a substantial earnest amount towards part of sale consideration to them.

If any person or persons, banks, financial institutions, Govt. Department public or private authorities, Etc., Whomsoever having any objection /claim/right over the property for the said transaction may approach to my office along-with all relevant original documents, etc. within (7) Seven days from the date of this publication. Thereafter, no claim or anybody will be entered and my client will proceed for registration to complete-the sale transaction.

Sd/- **M.Y. LAW FIRM & ASSOCIATES**
M/s M.YADAIAH GOUD
M.RAMA KRISHNA GOUD
M.JAYA KRISHNA GOUD
Advocates
Office at Flat No. 201, JD Residency, Shamshabad Municipal, Ranga Reddy Dist, Telangana State-501218.
Cell: 09963632535, 9182541234

PUBLIC NOTICE

General public It Is hereby inform that my Client **Sri GOVINOLLA SWAPNA** W/o Govinolla Krishna Reddy, Aged: 36 Years, Occ: Housewife, R/o H.No: 6-46, Mansanpalle (V) Maheshwaram (M), R.R Dist, TS. **(Hereinafter referred to as "VENDEE")** Have entered into an **AGREEMENT OF SALE** to purchase the **Western Part of the Plot No: 09, Adm. 92.00 Square Yards or Equivalent to 76.924 Square Meters, and Open Land Adjacent to Western Part of Plot No.09, Adm.77.00 Sq.Yards, or Equivalent to 64.382 Square Meters, total Adm.169.00 Square Yards Equivalent to 141.306 Square Meters in Survey No's. 586, 578 & 583, Situated at Rallaguda, (Presently Located at Adarsh Nagar Colony), Shamshabad (V) & (M), R.R Dist, TS,** and Bounded by **North:** Plot No: 10, **South:** Plot No: 08, **East:** Western Part of Plot No: 09, **West:** 25'-0" Feets Wide ROAD, from its lawful owners 1. Smt Sama Santhosha W/o S.Venkat Reddy, 2. Sri Sama Shankaramma W/o Late Sama Balwanth Reddy, 3. Sri Sama Chenna Reddy, 4. Sri Sama Janga Reddy, 5. Sri Sama Madhusudhan Reddy, and 6. Sri Sama Sripal Reddy, Sr.No: 3 to 6, All S/o Late Sama Balwanth Reddy. 7. Sri Sama Yadi Reddy, and 8. Sama Venkat Reddy both S/o Late Sama Janga Reddy., **(Hereinafter referred to as "VENDORS"),** Purchased through registered Sale Deed, Doct No: 4608/2006, Dt: 29-03-2006, Regd at SRO Shamshabad., and Ancestral Property of Family Members of Vendor No. 2 to 8, and paid a substantial earnest amount towards part of sale consideration to them.

If any person or persons, banks, financial institutions, Govt. Department public or private authorities, Etc., Whomsoever having any objection/claim/right over the property for the said transaction may approach to my office along-with all relevant original documents, etc. within (7) Seven days from the date of this publication. Thereafter, no claim or anybody will be entered and my client will proceed for registration to complete the sale transaction.

Sd/- **M.Y. LAW FIRM & ASSOCIATES**
M/s M.YADAIAH GOUD
M.RAMA KRISHNA GOUD
M.JAYA KRISHNA GOUD
Advocates
Office at Flat No. 201, JD Residency, Shamshabad Municipal, Ranga Reddy Dist, Telangana State-501218.
Cell: 09963632535, 9182541234